


# మనం

చిత్తూరు | తిరుపతి


శనివారం 2, ఆగస్టు 2025

6 పేజీలు




# "ఘనంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారి జన్మదిన వేడుకలు.."





**"అభిమానుల నుండి ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ.."**

**"ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే.."**

**ఏఎంసీ చైర్మన్ ప్రమాణస్వీకెన్**

బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా ఏఎంసీ చైర్మన్ ఎమ్మెల్యే టిడిపి నాయకులు భారీ ర్యాలీ –= బాణ సంచులు పెడుతూ జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అని నినాదాలు చేస్తూ ర్యాలీ బంగారుపాళ్యం ఆగస్టు 1.మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యంలో పూతలపట్టు శాసనసభ్యులు గౌ.డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భాస్కర్ నాయుడు ప్రమాణ శిఖరాన్ని నిర్వహించారుశుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలోఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే మురళీమోహన్ ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంపీ జయప్రకాష్. మండల పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు. ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా తరలివచ్చి స్థానిక మార్కెట్ సమీపమున ప్రమాణ ప్రమాణస్వీకారం నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కూరగాయలు, పండ్లతో రూపొందించిన విశేష గజమాలతో ఘనంగా సత్కరించారు. తరువాత మార్కెట్ యార్డ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని కొత్తగా నియమితులైన చైర్మన్ భాస్కర్ నాయుడు.డైరెక్టర్ల చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి భారీ కేక్ కట్ చేసి, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు తినిపించారు. ఈ వేడుకల్లో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని నగిరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ మురళీమోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని దుశ్శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సప్తగిరి ప్రసాద్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, గంగాధరనెల్లూరు నియోజకవర్గం పరిశీలకులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, కాణిపాకం మాజీ ఛైర్మన్ మణినాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు డైరెక్టర్స్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఎన్.పి.జయచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ లత బాబునాయుడు పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## బంగారు తిరుచ్చి పై పద్మావతి దేవి విహారం

తిరుచానూరు, ఆగస్టు 01 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఉద్యానవనంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు.అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ హరింద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నాం

**ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం..**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు (ఢిల్లీ): ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా.. ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం.., శాఖల వారీగా.., అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు.ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం-బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి.., కార్యరూపం దాల్చేవిధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు.అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం..,, మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.

## అసిస్టెంట్ టీచర్ యోగా ట్రైనింగ్ 140 మందికి శిక్షణ

**యోగ ప్రాధాన్యత**

**ఆయుర్వేదము - యోగ సమన్వయము అవగాహన**

తిరుపతి ఆగస్టు 1 మనం న్యూస్ : స్థానిక మంచినీళ్ల కుంట వద్ద అసిస్టెంట్ టీచర్ యోగా ట్రైనింగ్ లో 140 మందికి శిక్షణ లు జరుగుతున్నాయని ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం యోగ ప్రాధాన్యత, ఆయుర్వేదము - యోగ సమన్వయము అవగాహన కల్పించడం జరుగుతున్న దనిప రమ పూజ్య బాబా రాందేవ్ ఆశయ మేరకు పతంజలి యోగ సమితి, భారత స్వాబి. మాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీళ్ళ గుంట వెనుక ఉన్న విద్యోదయ స్కూలు ఆవరణమునందు అసిస్టెంట్ టీచర్ యోగా ట్రైనింగ్ సెప్టెంబర్ ఆరో తేదీ నుంచి ప్రారంభమైంది. ఈ ట్రైనింగ్ లో దాదాపు 140 మంది శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 15వ తేదీ వరకు జరుగుతుంది. ఇందులో భాగంగా పతంజలి యోగ సమితి జాతీయ కోఆర్డినేటర్ పరమార్థ దేవ్ , దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ స్వామి రిత్ దేవ్ 26 27 28 తేదీలలో ఈ కార్యక్రమానికి విచ్చేసి యోగ ప్రాధాన్యత ఆయుర్వేదము యోగ సమన్వయము అవగాహన కల్పించడమే కాకుండా యోగ శిక్షణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. తిరుపతి జిల్లా యోగ సమితి అధ్యక్షులు కైలాసింగ్ రాజపురోహిత్, భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు ఓటేరు కృష్ణ, మహిళా పతంజలి యోగ అధ్యక్షులు రాధిక , ఉమా, హరి, తంగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిలో కింగ్ జగన్మోహన్ రెడ్డి..



**ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదు..**

**జగన్ తప్పు తెలుసుకోకపోతే ఓట్లు కాదు కదా ప్రజలు రోడ్లమీద కూడా తిరగనివ్వరు..**

**జగన్ అవినీతి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది..**

**పక్క ఆధారాలతోనే లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి అరెస్టు..**

**టెక్నాలజీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ సి ఎం చంద్రబాబు..**

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.**

రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనను చిత్కారించుకుని 151 ఎమ్మెల్యే సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకను జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని, జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తన స్వగృహంలో తుడా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, ఒక తల్లిని అనరాని మాటలను అని వ్యక్తిగత దూషణలు చేసిన వల్లభనేని వంశీ లను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళు ఏమన్నా గాంధీలు నెహ్రూలా అని ఏద్దేవా చేశారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు ప్యాలెస్ లో కూర్చొని పరిపాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులకు కూడా తన వ్యవహార శైలిని మార్చుకోకుండా తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఎవరిని వదలం, కేసులు పెడతామంటూ బెదిరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉండకపోగా రోడ్ల పైన కూడా తిరగనివ్వరని హెచ్చరించారు. దేశంలోని అతిపెద్ద కుంభకోణాలలో ఒకటైన రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కాం కుంభకోణంలో ప్రజాధనాన్ని వాటాలు వేసుకొని వైసిపి నాయకులు పంచుకున్నారని విమర్శించారు. ప్రతినెలా 500 కోట్లు దోచేశారన్నారు. ఈ లిక్కర్ స్కామ్ లో చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పక్క ఆధారాలతోనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆయన పీఏ లు, గన్ మ్యాన్ లు ఎక్కడెక్కడ డబ్బులు తీసుకొచ్చారు ఎక్కడ దాచిపెట్టారు ఎవరెవరికి ఇచ్చారు వారి వాహనాలు ఎక్కడ తిరిగాయి సాటిలైట్ ఆధారాలు సైతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేణిగుంట సమీపంలో తీసుకువచ్చిన అనేక కంపెనీలు నేటికీ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సేవలను అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలు, పౌరులు వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అయితే జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇలానే వ్యవహరిస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



## పిల్లలకు నులిపురుగుల మాత్రల పంపిణీ

చిత్తూరు జిల్లా కలెక్టర్/ మెజిస్ట్రేట్ శ్రీ సుమిత్ కుమార్ గాంధీ గారు ఈరోజు జాతీయ నులిపురుగుల దినోత్సవ బ్యానర్ మరియు గోడ పత్రికలను ఆవిష్కరించారు. జిల్లాలో ఈనెల 1- 18 సంవత్సరముల లోపల పిల్లలకు అందరికీ నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకుని రక్తహీనత లేని సమాజ స్థాపన కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ గిరి, ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి గడ్కరీకి ఘన స్వాగతం

తిరుపతి: తిరుమల దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయంకు శుక్రవారం రాత్రి చేరుకున్న కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆరణి మదన్ లు స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కుటుంబ సభ్యుల కలిసి తిరుమల వెళ్ళారు.



## మెర్లపాక టోల్ గేట్‌పై కేంద్ర మంత్రికి సామంచి శ్రీనివాస్ ఫిర్యాదు

**ఆపరేటర్‌పై తక్షణ చర్యల కోరిన గడ్కరీ.**

తిరుపతి ఆగస్టు 1: శ్రీకాళహస్తి నాయుడుపేట జాతీయ రహదారిపై మేర్లపాక టోల్ గేట్ వద్ద టోల్ ఆపరేటర్ సాయి కంపెనీ కలెక్టింగ్ చేస్తున్న అధిక టోల్ ఛార్జీలపై కేంద్ర రోడ్డు రవాణా మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ కి బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై స్థానికుల నుండి మరియు రైతుల నుండి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో, భారీగా టోలు వసూలు చేస్తున్న టోల్ ఆపరేటర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే టోల్ వసూలు ఆపరేటర్‌ను తొలగించాలన్న ఆదేశాలను మంత్రి నితిన్ గడ్కరీ సంబంధిత అధికారులకు జారీ చేశారు


శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర

టూవీలర్ పార్కింగ్. ఆర్టీసీ బస్టాండ్

మదనపల్లి

మనం

తెలుగు దినపత్రిక

9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మీ..

ప్రొప్రైటర్ ఏ. మాధవ

రెండు తెలుగు రాష్ట్రాలలో 8 వసంతాలు పూర్తిచేసుకుని

9 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మనం తెలుగు

దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి హార్థిక శుభాకాంక్షలు

# చెప్పిన మాటలకు కట్టుబడిన ప్రభుత్వం టిడిపి!

**మాటల చెప్పి తప్పించుకునే తిరిగే పార్టీ వైఎస్సార్సీపి!**

**దేశం నాయకుడు చింతమాకుల దాము!**



పూతలపట్టు ఆగస్టు 1(మనం న్యూస్): చెప్పిన మాటలకు కట్టుబడిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని మాటలు చెప్పి తప్పించుకుని తిరిగే పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని దేశం నాయకుడు చింతమాకుల దాము పేర్కొన్నారు ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూతలపట్టు మండలం గొడుగు చింత పంచాయతి నందు దేశం నాయకుడు చెంతమాకుల దాము చేతులమీదుగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పెంచన కార్యక్రమం ఆయన చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి చేయడంలో ఎప్పుడు పూతల పట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ముందుంటాడని ఆయన అన్నారు వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులు కట్టలేకపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సంపద సృష్టించి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అది మన కళ్ళ ముందే కనబడుతుందని అన్నారు మద్యం మాఫియా ఇసుక మాఫియా చేసిన వైసిపి పార్టీ రాష్ట్ర సంపాదన దోసుకునిందని ఆయన ఎద్దేవా చేశారు వైసిపి పార్టీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో తొక్కి వేసిందని ఆయన అన్నారు తెలుగుదేశంప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడిందని ఆయన కొనియాడరు దళిత ప్రజలు ఎదుర్కొంటున్న వారి సమస్యలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉందని ఆయన తెలిపారు ఇప్పటికే సూపర్ సిక్స్ లో భాగంగా చెప్పిన మాట ప్రకారం ఆరు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని ఆయన అన్నారు గత ప్రభుత్వం వికలాంగులకు 5 వేలు చొప్పున పింఛను ఇస్తుండేవారిని అది కళ్ళారా చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కసారిగా 15 వేలు పెంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు 3 వేలు రూపాయలు పెన్షన్ 4 వేలు ఇస్తా ఉందన్నారు అదేవిధంగా సబ్సిడీ గ్యాస్ అన్నదాత సుఖీభవ పిల్లలు తల్లిదండ్రులకు తల్లికి వందనం మహిళలకు ఉచితపస్సు ప్రయాణం వంటి ఎన్నో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన్ననలు పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ అమ్మ వీఆర్వో అనురాధ పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి సచివాలయడిజిటల్ అసిస్టెంట్ క్రాంతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ చందు సచివాలయ వెల్ఫేర్ కిరణ్ దుర్గాభవాని లావణ్య సర్వేయర్ మంజునాథ గ్రామస్తులు గుణ శంకర్ ప్రతాప్ రాకేష్ సురేష్ పలువురు పాల్గొన్నారు.

## పూతలపట్టు ఎమ్మెల్యేకు

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దేశం నాయకుడు

**మురళిఅన్న జన్మదిన శుభాకాంక్షలు....**

**ఐరాల మండలం, పూతలపట్టు మండలం, సింగల్ విండో ఛైర్మన్లు, శేషాద్రి నాయుడు, జగన్నాథం**

**సన్మాన కార్యక్రమంలో పలువురు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు**



ఐరాల, ఆగస్టు 1 మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ నిర్వహించిన లోకల్ బాడీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లో డైరెక్టర్ సంబంధించి బాధ్యతలను శుక్రవారం నిర్వర్తించారు. ఈ సమావేశమునకు పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దిగ్విజయం చేస్తూ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అండ్ డైరెక్టర్లను ఉద్దేశించి ప్రభుత్వానికి, నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలిగించకుండా, రైతుల మనలను పొందుతూ, వాళ్ల సూచనల మేరకు, మార్కెట్ యార్డ్ అభివృద్ధిని సవి చూడాలని ఆదేశించారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫునుంచి ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని అధిరోహించి నియోజకవర్గం రైతుల కోసం పూర్తి బాధ్యతతో విధులు నిర్వహిస్తామని కొనేవాడారు, అలాగే రైతులకు మామిడి సీజన్ నందు గిట్టుబాటు ధరల ప్రభుత్వం తరపున రైతుల పట్ల పోరాడుతామని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నుంచి డైరెక్టర్ వరకు, ప్రమాణ స్వీకారలు నిర్వహించారు. ఇది ఎలా ఉండగా పూతలపట్టు ఐరాల మండలం సంబంధించిన సింగల్ విండో ఛైర్మన్ లను, వారికి వారి మండలాల జరిగిన రైతులకు ప్రభుత్వం తరఫునుంచి సానుకూలమైన వాతావరణ దృష్ట్యా, ప్రభుత్వం తరపు నుంచి అందవలసిన సబ్సిడీ, రైతులకి వెసులుపాట్లు, తయార అంశాలపై ఐరల పూతలపట్టు మండలాల సింగల్ విండోల్ ఛైర్మన్లు, శేషాద్రి నాయుడు జగన్నాధములు, మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రైతులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, అలాగే స్థానిక నియోజకవర్గ ప్రతినిధి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవాలని రైతులకు వారు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే, రానున్న నాలుగు సంవత్సరాలకు కూటం ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలతతోనే వ్యవహరిస్తూ ఉంది అని అన్నారు. మరి ముఖ్యంగా రెచ్చలు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ప్రత్యేక చొరవతో మరి ముఖ్యంగా చిత్తూరు జిల్లా పామిడి రైతుల పట్ల ఎనలేని మక్కువతో ఉన్నారని వారు పేర్కొన్నారు. ఎటువంటి సమస్య అయినా పరిష్కరించే దిశగా ప్రభుత్వం రైతులకు లాభాలు చేకూర్చే దిశగా ముందుకు వెళుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ తెలుగు హరిబాబు నాయుడు, మోహన్ నాయుడు, గోపి నాయుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్లు, గిరిధర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, లీడర్లు తదిర్లు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని లూటీ చేసిన గజదొంగ జగన్

**రాష్ట్రంలో జరిగిన అక్రమాలకు బాస్**

**వచ్చే ఎన్నికల్లో పులివెందులలోనూ గెలిచే పరిస్థితి లేదు**

**అభద్రతా భావంతోనే పర్యటనలు**

**మహిళలోకానికి జగన్ క్షమాపణలు చెప్పాలి**

**టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్**





తిరుపతి: ప్రజాధనాన్ని లూటీ చేసిన గజదొంగ జగన్మోహన్ రెడ్డి అని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు పర్యటనలో చంద్రబాబు పై మాట్లాడిన తీరుని తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని హెచ్చరించారు. జగన్ మెంటల్ కండిషన్ సరిగ్గా లేదని, అధికారం కోల్పోవడం, మరోపక్క వారి పార్టీ నాయకుల కు లిక్కర్ కేసులో జైల్లకు వెళ్లి బెయిల్ కూడా రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో జరిగిన అక్రమాలకు జగనే బాస్ అన్నారు. త్వరలోనే అక్రమాలు అన్నీ బయటకు వస్తాయని, వీటిని కప్పిపుచ్చడానికే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని విమర్శలు గుప్పించారు. జగన్ బందిపోట్ల కన్నా మోసగాడన్నారు. రాష్ట్ర ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సభ్య సమాజం తలదించుకునేలా మహిళలపై చేసిన వ్యాఖ్యలను జగన్ ఖండించాల్సింది పోయి సమర్ధించుకుంటున్నాడని అన్నారు. మహిళ లోకానికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు ఎవరు ఊహించిన విధంగా అక్రమాలు అవినీతి చేశాడని, అలాంటి వ్యక్తిని రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పించాల్సిన అవసరం ఉందన్నారు. తప్పులు చేసిన మిథున్ రెడ్డి,రోజా లను సమర్ధించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరోపక్క అధికారులను భయపెట్టే విధంగా జగన్ మాట్లాడుతున్నాడని, భ్రమలు వీడాలని, బెదిరింపులకు ఎవరు కూడా భయపడరని స్పష్టం చేశారు. చేసిన అక్రమాలకు ఎప్పుడు అరెస్ట్ అవుతాడో జగన్ కే తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెద్దిరెడ్డి ఎప్పుడో చంద్రబాబును కొట్టాడని అందువల్లే మిథున్ రెడ్డి పై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నాడని చంద్రబాబుపై తప్పుడు ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అలజడి సృష్టించడానికి జగన్ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ప్రస్తుతం ప్రజలు తెలుగుదేశం పార్టీకి నీరాజనాలు పడుతున్నారని, రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన వారు దివంగత ఎన్టీఆర్,చంద్రబాబు లేనని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో పులివెందులలోను జగన్ గెలిచే పరిస్థితి లేదని జోస్యం చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశాంతమైన పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు నిరంతరం శ్రమిస్తుంటే జగన్ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా హడావిడి చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని విమర్శలు గుప్పించారు. కక్ష సాధింపు చర్యలు చంద్రబాబుకి తెలియదని, గత ఐదేళ్ల వైసిపి పాలనలో కక్ష సాధింపు చర్యలు మాత్రమే చేశారని, చంద్రబాబుని జైల్లో కూడా పెట్టారని అన్నారు. శాంతిభద్రతలకు జగన్ విఘాతం కలిగిస్తున్నాడని, రాష్ట్రంలో వైసిపి పార్టీని బహిష్కరించాలని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ,నేతలు మన్నెం శ్రీనివాసులు, హేమంత్ యాదవ్,సుబ్బు యాదవ్, రామారావు లు పాల్గొన్నారు.

# బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా శేఖర్

**మల్ల కుప్పం శేఖర్ కు వడియా రాజు సంఘం ఆత్మీయ సత్కారం**





తిరుపతి ఆగస్టు 1 మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల కుప్పం శేఖర్ కు వడియా రాజు సంఘం ఆత్మీయ సత్కారం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకి రేణిగుంట రోడ్ హెూటల వనమాలిలో కార్యక్రమం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల కుప్పంశేఖర్ పాల్గొని మాట్లాడుతూ నాపై నమ్మకు తో నాకు బాధ్యత ఇచ్చిన పార్టీకి అధినాయకులకు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి అలాగే తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి దయాకర్ రెడ్డి కి అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డమెంబర్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీ భాను ప్రకాష్ రెడ్డి కి అలాగే కాళహస్తి డైనమిక్ లీడర్ అయిన రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద కి మరియు మా సంఘ నాయకులు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులకు అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు తూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తగా పార్టీలు బలోపేతం చేసే నా వంతు కృషి చేస్తానని పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన నేను సుముఖంగా పనిచేసే దానికి ముందు ఉంటానని తెలియజేస్తూ అదేవిధంగా మా యొక్క కులం వడ్డెర కులం ఈ వడ్డెర కులానికి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా అదే మాదిరి జిల్లాఅధ్యక్షుడిగా బాధ్యతలు చేసి మా యొక్క కులాన్ని ఐక్యమత్యం కోరకు సమావేశం లో పరిసి అందులో మా యొక్క డిమాండ్ గతంలో మేము సంచారు జాతులుగాత డిఎన్టియుగా పిలవబడే మమ్మల్ని బిసి ఏలో చేర్చి గత ప్రభుత్వం మాకు తీరని అన్యాయం చేశారు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి మమ్మలను ఎస్టీ జాబితాలో చేర్చాలని దేశంలో 13 రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీలు గా పరిగణిస్తూ ఉన్నారు కానీ ఈ ఆంధ్ర రాష్ట్రంలో బిసి ఏగా ఉండడం చాలా అన్యాయం ఇంకనైనా ఈ కూటమిప్రభుత్వం మన దేశం. ప్రధానమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడానికి అసెంబ్లీలో తీర్మానించి మన రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రానికి పంపితీర్మానిస్తారని మాకు నమ్మకం ఉంది అదేవిధంగా జిల్లాకు ఒక కమ్యూనిటీ భావన స్థలం కేటాయించాలని ఎందుకంటే మా పిల్లలు విద్య ఉద్యోగరీత్యా సిటీకి వస్తే విడితి చెందే దానికోసం రూమ్ బాడుగకట్టుకోలేక ఉన్నారు వాళ్ళు విద్య ఉద్యోగం సంపాదనకు అలవాటు పడాలంటే మాకి కమిటీ భవనం ఉంటే దాంట్లో ఉంటారని మా యొక్క నమ్మకం అదేవిధంగా మాకు ఒక స్వతంత్ర సమరయోధుడు అయిన వడ్డీ ఓబన్న విగ్రహ ప్రతిష్టాపనికి తిరుపతి పుణ్యక్షేత్రం ఒక జంక్షన్ కల్పిస్తారని ఆయన స్తూపం ఏర్పాటు చేసుకునే దానికి కే స్థలం కేటాయించాలని పత్రికా ద్వారా తెలియజేస్తున్నా ఈ కార్యక్రమకి మరొక్క అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ ఎస్సి మోచ్చ తమిళనాడు రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ వెంకటేష్ మౌర్య మాట్లాడుతూ దేశంలో ఏడు కోట్ల జనాభా కలిగిన వడ్డెర జాతిని అన్ని రాష్ట్రాల్లోనా తిరిగి సమావేశాలు పరిచి దేశం రాష్ట్రం అభివృద్ధి కోసం పనిచేస్తున్నటువంటి మా యొక్క కులాన్ని అన్ని రాష్ట్రాల్లోనా ఓకే రిజర్వేషన్ కల్పించాలని ప్రతిపాదనతో పార్టీ కోసం పనిచేస్తూ ఈ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రంలో 40 లక్షల జనాభా కలిగిన వడ్డెర జాతిని కూడా ఎస్సీ రిజర్వేషన్ కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి మరియు పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపే విధంగా ప్రయత్నం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో మల కుప్పం శేఖర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ మోరయ తమిళనాడు రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా వడ్డెర సంఘం అధ్యక్షులు దేరంగుల గిరిబాబు, బత్తల సుబ్రహ్మణ్యం, యనమల జగన్నాథం. లీగల్ అడ్వైజర్ దేరంగుల గుర్రప్ప, శ్రీనివాసులు,వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీరాములు,వడ్డెర సంఘం అధ్యక్షులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న దేశం నాయకుడు

**గుంటూరు మురళి!**





పూతలపట్టు ఆగస్టు 1 (మనం న్యూస్): పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ జన్మదినం పరిష్కరించుకొని శుక్రవారం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీ వద్ద ఉన్న పార్టీ కార్యాలయము నందు పూతలపట్టు తెలుగుదేశం పార్టీ నాయకుడు గుంటూరు మురళి ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపి ఆయన పుష్పమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరుకుంటానని నీకు దేవుడు అష్ట ఐశ్వర్యాలు ఇచ్చి మీ కుటుంబాన్ని చల్లగా చూడాలని ఆయన కొనియాడరు మీరు పూతలపట్టు నియోజకవర్గానికి శాసనసభ్యులుగా గెలవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యేని కొనియాడు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం ఎమ్మెల్యేలను అభినందించిన వారిలో పూతలపట్టు నాయకులు బిజెపి మండల కన్వీనర్ ప్రసాద్ నాయకులు రమేష్ కిట్టు సుధాకర్ సుకుమార్ తదితరులు ఎమ్మెల్యేకి పుష్ప గుచ్చాలుఇచ్చి సాలవుతో సన్మానించి అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు

## మంచి వ్యక్తిని కోల్పోయాం!

**మోహన్ రెడ్డిచిత్రపటానికి నివాళులు ఘటించిన!**

**వైయస్సార్సీపి నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి!**



పూతలపట్టు ఆగస్టు 1(మనం న్యూస్)బీ ఒక మంచి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వైఎస్ఆర్సిపి మహిళ విభాగ నాయకురాలు పూతలపట్టుగౌహతి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు తిరుపతి జిల్లా పాకాల మండలం సదరు పంచాయతీ న్యూ కాలనీకి చెందిన ఎంసి ఈశ్వర్ రెడ్డి మృతి చెందిన సంఘటన తెలిసిందే శుక్రవారం ఆయన స్వగృహం నందు జరిగిన శుభ స్వీకరణ లో ఆమె పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళులు అర్పించారు ఆమెతోపాటు వెళ్లిన కొంతమంది ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత



తిరుపతి, ఆగస్టు 1: జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు %ఞూ% గారి ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు.

## జనసేన కలపరవి

## జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు



పీలేరు ఆగష్టు 1మనం న్యూస్: జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పీలేరు ఏఎంసి డైరెక్టర్ కలప రవి పుట్టిన రోజును పురస్కరిం చుకొని శు క్రవారం పీలేరు నాలుగు రోడ్ల కూడలిలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కలప రవికి బొకేలు శాలవాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆయన ఆదేశానుసారం ఉమ్మడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని జనసేన పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేస్తానని నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకంతోనే భూమికి ఆరోగ్యం



ఏర్పేడు ఆగస్టు 1 మనం న్యూస్ : ఏర్పేడు మండలం బండార్లపల్లి గ్రామమునందు పీఎం ఆర్కే వి వై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితేనే రైతుకు సాగు ఖర్చు తగ్గడంతో పాటు , భూమికి ఆరోగ్యం చేకూరుతుంది, తద్వారా ఆహార భద్రత లభిస్తుంది, అని తెలియజేశారు . ఈ కార్యక్రమం నందు ఏర్పేడు మండలం వ్యవసాయ అధికారి శ్రీమతి సాగరిక గారు మాట్లాడుతూ , సేంద్రియ ఎరువుల లను రైతులు తప్పనిసరి గా వాడుకోవాలని, వ్యవసాయ శాఖ ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాలను మరియు పంటల భీమా పథకం గురించి, వివరించారు. పంటల భీమా కట్టుకోవాల్సిన వారు వారి సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలవవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రియాంక మరియు జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవి ప్రసాద్, మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్టర్ అహ్మద్ సేవలు భేష్



పుంగనూరు ఆగస్టు 1 మనం న్యూస్:పుంగనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్టర్ ఎస్కే అహ్మద్ భాష సేవలు ప్రశంసనీయమని లబ్ధిదారులు అంటున్నారు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ సెలవులో ఉన్న కారణంగా జాయింట్ సబ్ రిజిస్టర్ గా ఎస్కే అహ్మద్ బాషా ఉన్నందున ఆయన బాధ్యతలు చేపట్టారు రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో కార్యాలయ సిబ్బందితో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేసి త్వరితగతిన పంపుతుండడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ మేరకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## గుండెపోటుతోనారాయణస్వామి మృతి



బంగారుపాలెం ఆగస్టు 1. మనం న్యూస్. మండల కేంద్రమైన నివాసం ఉన్న. గురువారం రాత్రి గుండిపోడుతో నారాయణస్వామి మృతి చెందినట్లు. కుటుంబ సభ్యులు తెలిపారు. నారాయణ స్వామికి గుండెపోటు రావడంతో చిత్తూరు ప్రభుత్వ మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. 1 989లో చిత్తూరు చక్కెర పార్టీలో డైరెక్టర్ గా పనిచేస్తూ ఈయన గురువారం రాత్రి గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు సీనియర్ నాయకులు. బొమ్మాయిపల్లి ఈశ్వర్ నాయుడు. గోపి గౌడ్ ప్రముఖులు నివారించారు అర్పించారు. మృతి చెందిన నారాయణస్వామికి పలువురు టిడిపి నాయకులు సంతాపం వెళ్బిట్

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్సు కరం





పూతలపట్టు ఆగస్టు 1 (మనం న్యూస్): తల్లిపాలే బిడ్డలకు శ్రేయసకరమనే సి డి పి ఓ నిర్మల తెలిపారు తల్లిపాలు వారోత్సవ కార్యక్రమం భాగంగా శుక్రవారంఐ .సి. డి .ఎస్ ప్రాజెక్ట్ పూతలపట్టు ఐరాల పరిధిలోని పూతలపట్టు మండలం నందు ప్రపంచ తల్లిపాల దినోత్సవం ఆగస్టు 1వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు తల్లి పాలు వారోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు నిర్వాహల లో భాగంగా సి.డి.పి.ఓ ఆదేశాల మేరకు శుక్రవారం ఎం .బండపల్లి-1, బండపల్లి-2 ,అమ్మేపల్లి, వేపనపల్లి, బూసిపల్లి, వసంతాపురం, కేంద్రాల తల్లిపాలు వారోత్సవం నిర్వహించడం జరిగింది. పిల్లలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. తల్లిపాలు వలన తల్లి పాలల్లో ఉండే పోషకాలు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందని ఒక టీకా లాగా పని చేస్తుందని ఆరు నెలల వరకు బిడ్డకి కేవలం తల్లిపాలే ఇవ్వాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సి.డి.పి.ఓ నిర్మల, సూపర్వైజర్ రమాదేవి, భారతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాల్లు పాల్గొన్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమము

**శ్రీకాళహస్తి శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి**



ఏర్పేడు ఆగస్టు 01 మనం న్యూస్ : ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామములో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమము లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచినారు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు గారు %ఒ% రెడ్డివారి గురువారెడ్డి %ఒ%పేరం ధనంజయులు నాయుడు గారు, పున్నారావు గారు, శివశంకర్ రెడ్డి, రాఘవేంద్ర, చంద్రారెడ్డి, కేశినేని సుబ్రహ్మణ్యం, మునెయ్య (యూనిట్ )%జుఇఎజూజూ% మురగయ్య, నాగేశ్వరరావు, వెంకయ్య, సురేష్, జగదీష్, చంద్రశేఖర్ నాయుడు క్రిష్ణవేణి, రాజగోపాల్, రమణయ్య, గుణాయాదవ్, రచటి సుబ్రహ్మణ్యం , వెంకటరత్నం నాయుడు, %స్త్ర% సిద్దయ్య, %ఇ% సుబ్రహ్మణ్యం, %స్త్ర% ఈశ్వరయ్య, %స్త్ర% పెంచలయ్య, %ఇ% వెంకటయ్య, %ఎ% రాఘవలునాయుడు, %౦% పురుషోత్తం నాయుడు, %ఎ% రామచంద్రయ్య, %౦% మధు నాయుడు, %జు% బాలసుబ్రమణ్యం, %ఇ% చెంత్తయ్య ,%స్త్ర% పోలయ్య, జయప్రకాశ్ నారాయణ, రాజగోపాల్, ఉమశంకర్, దినకరనాయుడు, మనోహర్ నాయుడు %స్త్ర% సుబ్బు యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు %ఒ%కార్యకర్తలు మరియు చింతలపాలెం టీడీపీ నాయకులు పాలుగున్నారు

## మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు వితరణ**





తిరుపతి గ్రామీణ మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరు హరిజనవాడ లో వెలసిన శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపస్సు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారికి చిగురువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తమ సొంత నిధులు రూ.50 వేలు పినపెద్ద వెంకటరామయ్య, పెద్దలు జయరామయ్య లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే అమ్మవారి కొలుపు ఉత్సవాల్లో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులుయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామయ్య, మల్లీశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మునస్వామి, భాస్కర్ యాదవ్, నరేంద్ర, బాల, రఫీ, రుద్రయ్య, బాబి, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు వివోఐఎస్ డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం




కురబలకోట, ఆగస్టు 1, మనం న్యూస్ : కురబలకోట మండలం అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఎడునెట్ ఫౌండేషన్, వోడాఫోన్ ఇంటిలిజెంట్ సొల్యూషన్స్ సంస్థలు సంయుక్తంగా విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందుబాటులోకి తీసుకోరావడమే లక్ష్యంగా ఉచిత డిజిటల్ లర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాబోయే తరం టెక్ నాయకులను తీర్చిదిద్దే పునాది కార్యక్రమము విద్యార్థులకు స్వయంగా నేర్చుకునే ప్లాట్ ఫామ్ ద్వారా వివిధ రకాల నైపుణ్యాలను నేర్చుకునేలా అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, లైనెక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్, పవర్ బిఐ, ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్, డేటా అనలిటిక్స్ కోర్సులు ఉచితంగా డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం ద్వారా నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు. దీని ద్వారా పరిశ్రమకు అనుగుణమైన యూస్ కేసులు,ఇండస్ట్రీ నిపుణులచే ప్రత్యక్ష శిక్షణ ఇంటెన్షిప్స్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చే విధంగా ఈ రెండు సంస్థలు విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చేదిద్దనున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ వేదికలు పరిచయం అవుతాయని డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు. విజన్ కు మార్గం చూపే విద్యా కేంద్రంగా విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ మారనున్నదని ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణ రెడ్డి తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రపంచస్థాయి నైపుణ్యాలు వృత్తి అవకాశాలు, ఉన్నత గుర్తింపును అందించడానికి కృషి చేస్తున్నామని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ ఎం ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మాజీ ఎంపీపీ డి బిందు మాధవి

**ఆర్ సి పురంలో 92 నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ.**



రామచంద్రపురం :రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన భాగస్వామ్య పింఛన్లను శుక్రవారం నాయకులతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ. 4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసిందన్నారు. త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో 92 మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో పండుగలా టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం నూతన భాగస్వామ్య పింఛన్లు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులివర్తి నానీ లకు కృతజ్ఞతలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, కె. సోమశేఖర్, జవ్వాది ప్రకాష్,బి. సోము రాయల్, పి.వెంకటేష్ నాయుడు, ఆకా దేవరాజులు, వై జవహర్ రాయల్, టి వెంకటేష్ రెడ్డి, యోగ యాదవ్, కే మధుసూదన్ రెడ్డి, బొడ్డు శేఖర్ రాయల్, ఏ కుమార్, బత్తుల సురేష్, సచివాలయం సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హౌసింగ్ కాలనీలలో విద్యుత్, రోడ్ల నిర్మాణం

# వంటి మౌలిక వసతుల కల్పన ఖచ్చితంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**




చిత్తూరు, ఆగస్టు 01 : హౌసింగ్ కాలనీలలో విద్యుత్, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పన ఖచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు హౌసింగ్ పురోగతి పై డిఆర్ డిఏ పిడి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు వారాల వ్యవధిలో 217 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని, ఈ సంఖ్యను 300కు పెంచాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ లేఔట్లలో సమస్యలు ఉన్నట్లయితే ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తహశీల్దార్ లతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈ నెలలోపు రెండు లేదా మూడు గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని తెలిపారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే బాధ్యత ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో గృహ నిర్మాణాలు పూర్తి చేయడానికి వెలుగు సిబ్బంది మరియు ఏపీఎంలతో కలిసి ఎంపీడీఓలు కనీసం రెండు మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని ఎంపీడీఓలు క్షేత్రస్థాయికి వెళ్లి క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో గృహ నిర్మాణాల పూర్తికి హౌసింగ్ ఏఈ లతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న అసలైన యాక్టివ్ బెనిఫిషరీల సంఖ్యను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాదాపుగా పూర్తయ్యే స్థితిలో ఉన్న ఇంటి నిర్మాణాలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.పూర్తయిన గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక సంఘాల ద్వారా అర్హులకు రుణాలు మంజూరు చేయాలని, రుణాల మంజూరులో అవినీతికి పాల్పడరాదని తెలిపారు. వరుస సమీక్షలు నిర్వహించి బేస్మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్ లో ఉన్న ఇంటి నిర్మాణాల లబ్ధిదారులను గుర్తించి వారికి అదన ఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ కాలనీలలో విద్యుత్, రోడ్డు నిర్మాణం వంటి మౌలిక వస్తువుల కల్పన ఖచ్చితంగా జరగాలని తెలిపారు. గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్స్, సిమెంటు అందుబాటులో ఉంచుకోవాలని, నాణ్యతలో రాజీ పడవద్దు అని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు రూ. 137.19 కోట్లు ఖర్చు చేసి 6,175 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో గృహ నిర్మాణాలు బిలో బేస్మెంట్ లెవెల్ లో 73, బేస్మెంట్ లెవల్ 1219, రూఫ్ లెవెల్ 467 లో ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హౌసింగ్ ఈఈ కె.శంకరప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీలకు సుఖ ప్రసవాల జరగాలి

**అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక ఇవ్వాలి**



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్: చిత్తూరు, ఆగస్టు 01 : అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక రూపంలో కలెక్టర్ కు అందజేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారులను, డాక్టర్లను,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు పిసి %ఒ% పిఎన్ డిటి చట్టం కింద జిల్లా స్థాయి బహుళ సభ్యుల అప్రూవింగ్ అథారిటీ మరియు సలహాల పై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కమిటీ అధ్యక్షత హోదాలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅన్ని ప్రభుత్వాసుపత్రులలో ఎక్కువశాతంకాన్పులుజరగాలి .ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలోకూడాగర్భిణీలకుసుఖప్రసవాల జరగాలి. శస్త్ర చికిత్సలు ఎక్కువగా జరగకుండా చూడవలసిన బాధ్యత డాక్టర్లపై ఉన్నదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుఖప్రసవాలునెలకు 50నిర్వహించాలనితెలిపారు. ముఖ్యంగా జిల్లాలో జరిగే అబార్షన్స్ ప్రైవేట్ మరియు గవర్నమెంట్ నందు జరిగే వాటిని ఏఎన్ఎం, ఆశ వారిగాప్రోగ్రాంఅధికారులతో ప్రతి కేసును ప్రశ్నావళితో వెరిఫై చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు చట్ట నిబంధనల ప్రకారం గుర్తింపు లేనిచో అట్టి వాటిని మూసివేసేలాచర్యలుతీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రోగ్రాం అధికారులను నియమించి అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక ద్వారా తెలుపాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బందితో కలసి పిహెచ్ సి పరిధిలో జరిగే అబార్షన్ పై నిఘ ఉంచి నివేదిక సమర్పించాలని తెలిపారు.

జిల్లాలో పిసి%ఒ%పిఎన్.డిటి చట్టమును పటిష్టంగా అమలు చేయుట కొరకు న్యాయ శాఖ, పోలీసు శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖసమన్వయంతోపనిచేయాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లాలో పిసి%ఒ%పిఎన్.డిటి చట్టంను పటిష్టంగా అమలు చేయాలని, ఎవరైన చట్ట విరుద్ధమైన కార్య కలాపాలైన లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలకు పాల్పడిన వారు చట్టపరమైన, న్యాయపరమైన శిక్షలు అమలు చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పిసి%ఒ%పిఎన్.డిటి చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి ప్రజలకు చట్టంలోని శిక్షలు, జరిమానాల గురించి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న, ప్రోత్సహిస్తున్న వారి వివరములను సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అట్టి వారి వివరములను గోప్యంగా ఉంచాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

పిసి%ఒ%పిఎన్ డిటి చట్టంను ఖచ్చితంగా అమలు చేసి జిల్లాలో లింగ నిష్పత్తిని సమాన స్థాయికి తీసుకొచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి బృందాల ద్వారా మరియు డివిజినల్ స్థాయి బృందాల ద్వారా ప్రతి నెల తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ఏ ప్రాంతాల యందు భ్రూణ హత్యలు ఎక్కువ జరుగుచున్నవో అబార్షన్ లీస్ట్ ద్వారా ఆశా, %ఒచీవీ, ౼ఒఔ%, మహిళా పోలిసు కార్యదర్శి, %చీ+ఒ%లు మరియు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించి, అందుకు గల కారణాలను తెలుసుకొని లింగ నిర్ధారణకు పాల్పడుచున్న వారిపై ఎవరైన సరే పిర్యాదు చేయవచ్చుని, అట్టివారి వివరములు గోప్యంగా ఉంచబడునని, చట్టవ్యతిరేఖ కార్యకలా పాలకు పాల్పడుచున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొనబడునని తెలిపారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాల వారు ఎవరైన గర్భస్థ పిండ లింగ నిర్ధారణకు పాల్పడుచున్న వారి పై పిసి%ఒ%పిఎన్ డిటి చట్టం సెక్షన్ 23, 24, 25 క్రింద కేసు నమోదు చేసి జరిమానాలు విధించి, శిక్షలు అమలు చేయాలని కమిటి సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధారాణి, ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటప్రసాద్, డిసిహెచ్ఎస్ డా.పద్మాంజలి,పిసిపిఎన్ డిటి ఇంచార్జ్ నోడల్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, దిశ సీఐ.మహేశ్వర్, డా.ఉషశ్రీ ,డా.లత, డా. ప్రశాంత్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, సుబ్రమణ్యం, ఎస్జీవోశేషాద్రి, రమా దేవి,రామారావు,లీగల్ కన్సల్టెంట్ ఇంద్రాణి, డెమో జయరాముడు, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలోనే నిరుపేదలకు సంతోషం



తంబళ్లపల్లి మనం న్యూస్ : రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నే నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరి బతుకులు సంతోషంగా సాగాయని మహిళలు వ్యాఖ్యానించారు. శుక్రవారం మండలంలోని రేణుమాకుల పల్లె, ఎద్దుల వారి పల్లె, ఎర్రసాని పల్లెల పంచాయతీలలో పలు గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్తూ క్యూఆర్ కోడ్ కరపత్రాలను పంచుతూ ... గత జగనున్న పాలన , చంద్రబాబు పాలన వేరే జు వేసుకుంటే ఎవరి పాలన బాగుంది. సూపర్ సిక్స్ హామీలు అమ్ములు అయ్యాయా సంక్షేమ పథకాలతో మీ ఇంటికి ఏమైనా లబ్ధి చేకూరిందా ప్రజల అభిప్రాయాలను సేకరించారు. జగనన్న పాలనకు చంద్రబాబు పాలనకు గజాల తేడా ఉందని ఇప్పుడు ఎలాంటి సంక్షేమ పథకాలు పేదల దరి చేరడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉంది అన్ని పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వర్షాలు పడకపోవడం సాగు చేసేందుకు అప్పులు చేసి చేయాల్సి వచ్చిందనిఇప్పుడు అప్పులు ఎలా తీర్చేది దేవుడా అంటూ నెట్టు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు గతంలో రైతు భరోసా సకాలంలో అందేదన్నారు ఇప్పుడు ఇప్పుడు పేరుకే అన్నదాత సుఖీభవ అన్నారే గాని ఇప్పటివరకు ఇచ్చింది లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు పంట బీమా చెల్లించడంతో నష్టపరిహారం వచ్చేదన్నారు ఇప్పటి ప్రభుత్వం పంట బీమా కూడా చెల్లించకపోవడంతో నష్టపరిహారం కూడా అందే పరిస్థితి కాన రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సూపర్ సిక్స్ హామీలను అమలు పరిచి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అహ్మదాబి రెడ్డి నారాయణ, సుగుణమ్మ, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్

### అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లా వ్యాప్తంగా

# 2.05 లక్షల రైతులకు 138 కోట్ల రూపాయలు లబ్ధి పొందనున్న రైతులు

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



చిత్తూరు, ఆగస్టు 01: అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 2 వ తేదీన 2.05 లక్షల రైతులకు 138 కోట్ల రూపాయలు లబ్ధి పొందునున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాత సుఖీభవ మొదటి విడత ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన ఒక్కొక్క రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమకానున్నాయని, ఆగస్టు 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారన్నారు.జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,05 లక్షల మంది రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఈరోజు మొదటి విడతగా 7 వేలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కబ్జా దారుల నుంచి మా ఇంటిని కాపాడండి

**ఎస్ పికి భాధితుడు వినతి**



తిరుపతి, ఆగస్ట్ 1,మనం న్యూస్ :తిరుమలలో ఉన్న మా ఇంటిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి, కబ్జా చేసి చేసిన వారి నుంచి మా ఇంటిని కాపాడే తమకు స్వాధీనం చేయాలని తిరుపతికి చెందిన బాధితుడు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకి విన్నవించారు. తిరుపతి పోలీస్ పెరడ్ గ్రౌండ్లో ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన బాధితుడు ఆర్. సుదీర్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో ఉన్న సాదూరుమఠం సందులో ఉన్న మమల్ని టిటిడి పునరావాసం కింద ఆర్బి సెంటర్ ను నిర్మించి 1977 సంవత్సరంలో ఆర్ ఓ సి.నెం. %బా%3/9968/74, తేది 11.02.1977 (14/156) ఇంటిని కేటాయించింది. ఈ ఇంటి కేటాయింపులో మానాన్న ఆర్. క్రిష్ణయ్య (లేట్) కు వయస్సు తక్కువగా ఉందని, మా నాన్నకు అక్క అయిన కె.సుబ్బరత్నమ్మ పేరుపై టిటిడి అధికారులు ప్రొసిడింగ్ ఇచ్చి అలాటిమెంట్ ఇచ్చారు. నాకు వరసకు అత్త అయిన కె.సుబ్బరత్నమ్మకు పిల్లలు లేరు. మేమందరం కలిసి ఒకే ఇంటిలో ఉమ్మడి కుటుంబముగా నివాసమున్నాము. మా అత్త సుబ్బరత్నమ్మ ఆరోగ్యం క్షీణించింది, ఆమె చివరి రోజు వరకు అన్ని మేమె చూసుకున్నాము. చివరగా ఆమె తదనంతరం, ఆమెకు టిటిడి ద్వారా వచ్చిన ఇంటికి వారసులుగా ఆర్.సుధీర్ అయిన నన్ను మా "నాన్నకు చెల్లెలు కుమారుడైన శ్రీధర్ పేర్లపై 12-10-2011న వీలునామా వ్రాసి ఇచ్చి ఆమె మరణించిందని తెలిపారు. మా అత్త సుబ్బరత్నమ్మ మరణానంతరం ఆ ఇంటిని ఆరు నెలల పాటు మూసివేయాలని కుటుంబ సభ్యులమంతా నిర్ణయించి తాళం వేయడం జరిగింది. అయితే మా నాన్నకు చెల్లెలు అయిన జయమ్మ కుమార్తె విజయలక్ష్మీ, ఆమె భర్త నాగభూషణం అలియాస్ టోకీ(టిటిడి విశ్రాంత ఉద్యోగి) మా అత్త సుబ్బరత్నమ్మకు కుమార్తెను అని చెప్పుకుంటూ మూసి ఉంచిన మా ఇంటిలో దౌర్జన్యంగా ఆక్రమించి తిష్ట వేశారు. ప్రస్తుతం టీటీడీ రెవెన్యూ విభాగం వారు ఆర్.బి సెంటర్ లో యజమానులు ఎవరు?, కొనుగోలుదారులు ఎవరు?, వారసులు ఎవరు? అని విచారణ చేస్తుండగానే, దౌర్జన్యంగా మా ఇంటిలో నివాసం ఉన్న విజయలక్ష్మి, ఆమె భర్త నాగభూషణం అలియాస్ టోకీ, విజయలక్ష్మి తల్లి జయమ్మ (విశ్రాంత టిటిడి ఉద్యోగి) రెవెన్యూ విభాగ విచారణ అధికారులకు నకిలీ డాక్యుమెంట్లను చూపించి, వారి పేర్లను నమోదు చేసుకోవాలని ప్రయత్నం చేశారు. నాకు సమాచారం అందడంతో తిరుమలకు వెళ్లి నా వద్ద ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్లను అధికారులకు చూపించి మా పేర్లను నమోదు చేయించుకోవడం జరిగింది. దౌర్జన్యంగా మాకు చెందిన ఆర్ బి సెంటర్ 14/156 ఇంటిలో తిష్టవేసిన విజయలక్ష్మి, ఆమె భర్త నాగభూషణం అలియాస్ టోకీ, విజయలక్ష్మి అమ్మ జయమ్మపై చట్ట పరంగా చర్యలు తీసుకుని, మా ఇంటిని తిరిగి మా స్వాధీన పరచాలని ఈ సందర్భంగా బాధితుడు సుధీర్ ఎస్ పిని వేడుకున్నారు. స్పందించిన ఎస్పీ తమ పరిధి మేరకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు అవగాహన ర్యాలీ



తిరుపతి,ఆగస్టు 1,మనం న్యూస్:ఎస్ వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి మరియు ప్రసూతి వైద్యశాల నందు తల్లి పాల వారోత్సవాలు (ఆగష్టు 01-08-2025 నుండి 07-08-2025) వరకు చిన్నపిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని రుయా ఆసుపత్రి ప్రాంగణము మరియు ప్రసూతి ఆసుపత్రి లో ప్రారంభించిన అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు, ఎంత ముఖ్యమో, దాని వలన కలిగే లాభాలు గురించి, తల్లులకు, వారి సహాయకులకు తల్లిపాల వారోత్సవం సమయంలో ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, తల్లిపాలు పుట్టిన బిడ్డకు పట్టించడం వలన, ఎన్నో వ్యాధుల నుంచి దూరం చేయవచ్చునని, ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాము అని ఆయన తెలిపారు.ఈతరం యువత తల్లిపాల అవగాహన కార్యక్రమాలను వైద్యులు, వైద్య సహాయకులు, ద్వారా విషయములు తెలుసుకొని అందరి తల్లిదండ్రులకు వివరించినట్లయితే ఆరోగ్యకరమైన బిడ్డలను కనవచ్చునని ఆయన తెలిపారు.దీనిని స్ఫూర్తిగా తీసుకొని, గ్రామాలలో, పట్టణాలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వివరించినట్లయితే సంపూర్ణ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మనము రాబోయే తరాలకు అందించవచ్చునని అన్నారు.ఆరోగ్య మైన బిడ్డలను కాపాడుకునే దానికి ఈ తల్లిపాల వారోత్సవాల అవగాహన ఎంతో ముఖ్యమైనది.ఈ కార్యక్రమం లో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ జె. రాధా, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. ప్రమీల దేవి,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్బి. నిర్మల దేవి,ప్రొఫెసర్ డాక్టర్ కె. రాధ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ మనోహర్,పెడియాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ కిరీటి , రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రాం మోహన్ పాల్గొన్నారు. డాక్టర్ ప్రమీల దేవి. తదుతరులు పాల్గొన్నారు.


# భూమిరెడ్డి, రాయవరంలతో... పల్లి మురిసింది...!

**రోడ్డు నిర్మాణంతో నాగలకుంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపిన వైనం**



చిన్నగొట్టిగల్లు ఆగస్టు 1మనం న్యూస్: గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నను, ఎప్పటికైనా తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కలగకపోతుందా అని, ఎన్నో ఏండ్లుగా గ్రామస్థులు నిరీక్షిస్తున్న వైనం దాతలకు తమ సమస్యలను విన్నవించారు. సమస్య క్షణాలల్లో పరిష్కారానికి నోచుకోని ఎట్టకేలకు గ్రావెల్ రోడ్డు తో కొత్త రూపు రేఖలు దిద్దుకొవడం ఆ ఉరి ప్రజలు సంతోష ఆనందాలకు అవధులు లేకుండా చేసాయి ... పల్లి పల్లె మురిసి పోయింది.ఎర్రవారి పాలెం మండలం,బోడేవాండ్లపల్లి గ్రామం, నాగలగుంట గ్రామ కమిటీ సభ్యులు విజ్ఞప్తి మేరకు గుండాలబైయలు రోడ్డు నుండి నాగలకుంట గ్రామంలోకి ఉన్న రోడ్డు వర్షం వల్ల రోడ్డుకు కోతలు ఏర్పడి, ప్రజలు నడవడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉండేది. కనీసం వాహనాలు,ఆటోలు రాకపోక లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగలకుంట గ్రామ కమిటీ సమావేశంలో పెద్దలు భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,రాయవరం నాగ నిరంజన్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన భూమి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చులతో రోడ్డుకు అవసరమైన గ్రావెల్ రోడ్డు ను ఏర్పాట్లు చేశారు..దాతలకు నాగలకుంట గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెదురు కుప్పం పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన ఎస్పీ మణికంఠ చందోలు



వెదురుకుప్ప0. మనం న్యూస్ ఆగస్టు 1: శనివారం చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరం సర్కిల్ పరిదిలోని వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షించారు.పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది. పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎండి పి.ఎల్, పి.డి.ఎస్ రైస్, తదితర అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలి. మహిళా పోలీసుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మైనర్ లపై జరిగే అఘాయిత్యాలు, అనర్థాలపై తెలియజేయాలి. అమ్మాయిలను మోసగించడం, వేధించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదైన హత్యకేసులకు గల కారణాలపై అధ్యయనం చేసి నియంత్రణకు కృషి చేయాలి. కీలక హత్య కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తీ చేసి ఛార్జిషీట్లు, కోర్టులకు సమర్పించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నియంత్రణ చర్యలు చేపట్టాలి. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్ పి సి , తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు.

## కూటమి శ్రేణులు పింఛన్ లు పంపిణీ



చిన్నగొట్టిగల్లు ఆగస్టు 1మనం న్యూస్ :చిన్నగొట్టిగల్లు మండలం జంగా వాండ్లపల్లి, చిట్టే చర్ల,నెల్లుట్లవారి పల్లి,తిప్పి రెడ్డి గారి పల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కూటమి శ్రేణులు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి పాల్గొన్నారు అర్హులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు

**మిట్టశివ.**



పీలేరు ఆగస్టు 1 మనం న్యూస్:ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం యువ నాయకులు మిట్ట శివ అన్నారు. శుక్రవారం సచివాలయం నాలుగులో కొత్తగా 11 మందికీ పెన్షన్లు మంజూరు కాగా వారికి అందజేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మిట్ట శివ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని ఎన్నికల్లో ఇచ్చిన మాట సూపర్ సిక్స్ ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల ఆశలు నెరవేరుస్తున్నారని పెన్షన్లు గాని ఉచిత గ్యాస్ తల్లికి వందనం ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్న క్యాంటీన్ విదేశాల నుండి మన రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పే లాగా యువతకి ఉద్యోగ ఉపాధి కల్పించాలని లక్ష్యంతో నారా లోకేష్ కృషి చేస్తున్నారని. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని, అన్ని వర్గాలప్రజలను దృష్టిలో పెట్టుకొని సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు హారతులు పడుతున్నారని అన్నారు.

## 32 వ డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా



చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత చిత్తూర్ యంగ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు శ్రీ గురజాల జగన్మోహన్ గారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో 32 వ డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న డివిజన్ నాయకురాలు ఎన్ హేమావతి తదితరులు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



తంబళ్లపల్లి మనం న్యూస్:తంబళ్లపల్లె ప్రాంతీయ పశువైద్య శాల లో మదనపల్లె పశు సంవార్ధక శాఖ ఉప సంచాలకులు డా. శ్రీనివాస్ నాయుడు గారు తంబళ్లపల్లె మరియు పెద్ద మండ్యం మండలాల సిబ్బంది కి సమీక్ష సమావేశం నిర్వహించారు. పాడి రైతులకు సకాలం లో మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్య క్రమాలు క్షేత్ర స్థాయి లో రైతు లకు చేరువ చేయాలి అని సూచించారు. సహాయ సంచాలకులు డాక్టర్ సుమిత్ర, తంబళ్లపల్లె పశు వైద్యాధికారి డా. విక్రమ్ రెడ్డి, పెద్దమండ్యం పశువైద్య అధికారులు డా. ఉస్మాన్, చరిత ,సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడేపల్లి మండలంలో 95 శాతం పింఛన్లు పంపిణీ



చౌడేపల్లి ఆగస్టు ఒకటి మనం న్యూస్: చౌడేపల్లి మండలంలో 95 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో లీలా మాధవి తెలిపారు మండల వ్యాప్తంగా గల 15 సచివాలయ కేంద్రాల పరిధిలో అధికారులందరూ ఉదయం నుంచి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు మండలానికి నూతనంగా 95 వితంతు పింఛన్లు మంజూరు అయినట్లు వివరించారు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు మండలంలోని సచివాలయాలని నూతన సిబ్బంది వచ్చినప్పటికీ పింఛన్ల పంపిణీలో లక్ష్యాలను అధిగమించిన సచివాలయ అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు


## 2 న అన్నదాత సుఖీభవ - మొదటి విడత
## పి. యం కిసాన్ - 20 వ విడత నిధులు విడుదల.




చౌడేపల్లి ఆగస్టు ఒకటి మనం న్యూస్: ఈనెల 2న శనివారం అన్నదాత సుఖీభవ మొదటి విడత సీఎం కిసాన్ 20వ విడత నిధులు విడుదల మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు కార్యక్రమంలో భాగంగా చౌడేపల్లి మండలంకు సంబంధించి మొదటి విడత నిధులు 4.29 కోట్ల రూపాయలు 6129 మంది రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయల చొప్పున మొత్తం ఒక రైతు కుటుంబానికి 7 వేల రూపాయలు చొప్పున విడుదల చేయడం జరుగుతుందన్నారు ఈ లబ్ధి మొత్తం ఆధార్ లింక్ అయిన రైతు బ్యాంక్ అకౌంటు కు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్రం లోని ప్రతి రైతుసేవాకేంద్రం లోనూ రైతులకు ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని చూపించవలసిందిగా ఆదేశాలు రావడం జరిగిందన్నారుకాబట్టి ఈ కార్యక్రమానికి మండలంలో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి పొందుతున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనవలసిందిగా కోరుతున్నామన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరం

**బీసీ నాయకుడు చిరంజీవి**



ఎస్ఆర్ పురం ఆగస్టు 01 మనం న్యూస్.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరమని బూత్ కన్వీనర్ చిరంజీవి అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పంచాయతీ పెద్ద తయ్యూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నడూ చేయని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటి వద్దకే పంపిణీ చేయడంతో వారి సంతోషానికి అవధులు లేవని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## శ్రావణం రాహుకాల అభిషేకం పాల్గొన్న భక్తులు.



చౌడేపల్లి ఆగస్టు ఒకటి మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం పలు కార్యక్రమాలు జరిగాయి శ్రావణమాసం కావడంతో అందులోనూ రాహుకాల అభిషేక సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఉదయాన్నే అమ్మవారికి విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అభిషేకాలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి ఆలయం సమీపంలోని పాత కళ్యాణ కట్ట వద్ద ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం స్వయంగా అన్నదాన శిబిరంలో భోజనాలను వడ్డించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సౌకర్యాలను సమకూర్చారు

## స్కూటర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలు



చౌడేపల్లి ఆగస్టు ఒకటి మనం న్యూస్: స్కూటర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలైన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది బాధితుని కథనం మేరకు... మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలకు చెందిన ఉత్తరాది రమణ గ్రామానికి సమీపంలోని సచివాలయం వద్దకు తన టు వీలర్ పై బయలుదేరాడు జంగాలపల్లి క్రాస్ వద్ద స్కూటర్ అదుపుతప్పి కిందకు పడింది రమణకు తీవ్ర గాయాలయ్యాయి గాయపడ్డా అతన్ని 108 సేవలు ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.


## పాలేరులో తల్లిపాలు వార్షికోత్సవం



బంగారుపాలెం ఆగస్టు 1. మనం న్యూస్. బంగారుపాలెం మండలంలోని పాలేరు గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం. ఐ సి టి ఎస్ అధికారి వినతి శ్రీ. సూపర్వైజర్. షా మీద వేగం. మెడికల్ అధికారులు. అంగన్వాడి టీచర్లు. తల్లిపాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అవసరమని పాలేరు గ్రామపంచాయతీలో గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగముగా తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని అన్నారు. మంచి ఆహారం తల్లికి బిడ్డకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## గోకులాలకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేయరాదు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, ఆగస్టు 01: గోకులాల బిల్లులు చెల్లింపులలో జాప్యం చేయరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో నరేగా పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి పశువులకు నీడ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మినీ గోకులాల పేరుతో షెడ్ల నిర్మాణాలు చేపట్టింది. ఉపాధి హామీ నిధులతో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఈ షెడ్ల నిర్మాణాలకు లబ్దిదారులను ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,795 మినీ గోకులాల షెడ్లు నిర్మించడమే ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఒక్కో షెడ్ నిర్మాణానికి సుమారు రూ.2.30 లక్షల అంచనా వ్యయంతో రూ.62.93 కోట్ల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పనుల్లో పురోగతి చూపేలా షెడ్ల పనులు పూర్తికాగానే 10 రోజులలో బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు, పొలిటికల్ వారితో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి పనులను పూర్తి చేయాలన్నారు. ఏమైనా మీ పరిధిలో పనులు ఇబ్బంది ఉంటే నా దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఏ పనులు అయితే జరిగాయో ఆ పనులు మాత్రమే ఆన్లైన్ నందు మెటీరియల్ షీట్ నందు అప్లోడ్ చేసి ఎస్టిమేషన్ రెడీ చేయాలన్నారు. పూతలపట్టు, చౌడేపల్లి నందు ఎస్ ఈ ఇరిగేషన్ పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పోస్ట్ ఆఫీసులో జీరో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు అని సిస్టం వినియోగించుకోవచ్చునన్నారు. పోస్ట్ ఆఫీస్ లో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోస్ట్ ఆఫీస్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డ్వామా, డిఈ లు, ఏ ఈ లు, ఇరిగేషన్ అధికారులు, ఏపీ డీలు, ఏపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అడవిలోకి చొరబడుతున్న వ్యక్తి అరెస్టు

### పిడిలేని గొడ్డలి స్వాధీనం




తిరుపతి క్రైమ్, ఆగస్ట్ 1,మనం న్యూస్:పిచ్చాటూరు ప్రాంతంలో నిషేధిత అడవుల్లోకి ప్రవేశిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి పిడిలేని ఇనుప గొడ్డలిని టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ ఎన్. ఈశ్వర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ ఎం. కస్తూరి బాయి తో కలసి గురువారం పుత్తూరు రేంజ్, పాలమంగలం అటవీ సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. అరణ్య కండ్రిగ అటవీప్రాంతంలో కొందరు వ్యక్తులు కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు అడవుల్లోకి పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతని వద్ద నుంచి పిడిలేని గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ వీ. శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత




తిరుపతి, ఆగస్టు 1,మనం న్యూస్:జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు.



## ఎంఆర్ పల్లి నందు వితంతు కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

### కొట్టే హేమంత్ రాయల్

ఎంఆర్ పల్లి 20 డివిజన్ నందు కొత్త పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు మరియు ఎంఆర్ పల్లి కో క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు తో కలిసి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో గురువారం పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ అయ్యంగార్ బాలా,రమేష్, నాగేంద్ర, ప్రవీణ్, గంగులయ్య,కొండారెడ్డి, రాజశేఖర్,రంగారెడ్డి మరియు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## టీటీడీకి రూ.25 లక్షలు విరాళం



తిరుమల, ఆగస్ట్ 1,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన పి.శ్రీకాంత్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించారు.

ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## శ్రీ ఆరిమాను గంగమ్మ దేవస్థానంకు ప్రహరీ గోడ సిమెంట్ ఫ్లోర్ విరాళాధాతగా

### కొటార్లపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి




ఎస్ఆర్ పురం ఆగస్టు 01 మనం న్యూస్.. ఎస్ ఆర్ పురం మండలంలోని శ్రీ ఆరిమాని గంగమ్మ దేవస్థానం నందు కొటార్లపల్లి గ్రామ నివాసి సుబ్రహ్మణ్యం రెడ్డి విరాళాధాత గా ముందుకొచ్చి అరిమాని గంగమ్మ భక్తుడుగా గత ఎన్నో ఏళ్లుగా రేకుల షెడ్డు కింద మట్టి నేలను చూసి చాలా ఇబ్బందికరంగా ఉండడంతో ఆ షెడ్డు కి చుట్టుపక్కల ప్రహరీ గోడ లోపల సిమెంట్ ఫ్లోర్ కల్పించారు.. చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు హిమాచలపతి రెడ్డి,వెంకటరమణ,వెంకట చలపతి, ఎస్ఆర్ పురం జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంజేరి చందు తదితరులు పాల్గొన్నారు..

## తాగునీటి మోటార్ వైర్లు చోరీ



తొట్టంబేడు, ఆగస్టు 1, మనం న్యూస్: మండలంలోని తొట్టంబేడు పంచాయతీ ఒకటవ గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న నాలుగు తాగునీటి మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లను గుత్తి తెలియని వ్యక్తులు అపహరించినట్లు తొట్టంబేడు మండలం సర్పంచ్ సుబ్బయ్య మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అనంతరం పోలీస్ సిబ్బంది చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ వైర్ల చోరీకి పాల్పడిన దొంగలను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డిని పరామర్శించిన దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి, ఆగస్టు 1, మనం న్యూస్:తిరుపతి సంకల్ప హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డిని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పరామర్శించారు. చెంచు రెడ్డి త్వరగా కోలుకుని ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు,పరామర్శించిన వారిలో తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఆంటోనీ, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## అమ్మపాలు 'అమృతం'




తొట్టంబేడు, ఆగస్టు 1, మనం న్యూస్:తల్లిపాలు బిడ్డకు అమృతంలా పనిచేస్తాయని శ్రీకాళహస్తి ఐసిడిఎస్ శాఖ సూపర్వైజర్ మరియమ్మ తెలిపారు. స్థానిక రామచంద్రాపురం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు కేవలం బిడ్డ ఎదుగుదలకే కాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. అయితే ప్రస్తుత సమాజంలో కొందరు తల్లులు పాశ్చాత ధోరణికి అలవాటు పడి బిడ్డకు పాలిచ్చే సంప్రదాయానికి తిలోదకాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది బిడ్డపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సురేఖ, హెల్పర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ రాజ్ గుప్తాను పరామర్శించిన బృందమ్మ



శ్రీకాళహస్తి, ఆగస్టు 1, మనం న్యూస్:పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త గుప్తా మెడికల్స్ అధినేత ఆనంద్ రాజ్ గుప్తా ఇటీవల అనారోగ్యానికి గురై అమర హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు, వారిని స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హాస్పిటల్ నందు ఆయనను పరామర్శించారు, ఆయన ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వితంతు పెన్షన్ లబ్దిదారులు

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరం జిల్లా నాయకులు శ్రీధర్‌యాదవ్



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరమని జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 17 నూతన వితంతు పెన్షన్ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నడూ చేయని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటి వద్దకే పంపిణీ చేయడంతో వారి సంతోషానికి అవధులు లేవని అన్నారు. అనంతరం శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో వితంతువు పెన్షన్ లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు దేవరాజు నాయుడు,గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్,, బుజ్జి బాబు రెడ్డి, జయరామి రెడ్డి, తుకారాం రెడ్డి,దామోదర్ రెడ్డి, అఖిల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం., పెనుమూరు మండలం,



చింతపంట గ్రామపంచాయతీ, తూర్పు పల్లి హరిజనవాడలో, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ వి ఎం థామస్ గారు, మరియుఏపీ మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న.,ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల జనసేన అధ్యక్షులు శ్రీనివాసులు, చిత్తూరు జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్, మండల తహసీల్దార్ మరియు మండల అధికారులు, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, దయ, జనసైనికులు మురళి, చంద్రబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోవిద్యావ్యవస్థ విచ్ఛిన్నం.. YSRTA ఆరోపణ.

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కూటమి ప్రభుత్వం విధానాల వలన విచ్చినం అయిందని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వి. రెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రస్థాయిలో అధికారులు చేపడుతున్న ప్రణాళికలు, విద్యా సంబంధ చర్యలు ప్రాథమిక విద్యను బలహీనపరుస్తున్నాయన్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఉన్న ఇబ్బందులు, నెట్వర్క్ సమస్యలు పట్టించుకోకుండా అధికారుల అత్యుత్సాహం, ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం ఇష్టానుసారంగా ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు. త్వరలో ఉపాధ్యాయులు కూటమి సర్కారు ప్రవేశపెడుతున్న యాప్లు, ఆన్లైన్ పనులకు, జూమ్ మీటింగ్లు వ్యతిరేకంగా రోడ్ ఎక్కే పరిస్థితి కనబడుతుందన్నారు. పాఠశాలలు ప్రారంభం నుంచే కిట్లు పంపిణి, యూనిఫాం పంపిణీ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, యోగ,మెగా పీటీఎం మరియు 18 రకాల కర్మయోగి కోర్సులు, శాని%

## పాఠశాలలో ఆగస్టు 15 తరువాత పరీక్షలు నిర్వహించండి: వైయస్ఆర్టీఏ డిమాండ్



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో నిర్వహించనున్న ఎఫ్ ఏ 1( ఫార్మేటివ్ అసెస్మెంట్ టెస్టులు)ఈనెల 15 తరువాత నిర్వహించాలని వైఎస్ఆర్టీఏ రాష్ట్ర ట్రెజరర్ వి రెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో వినతి చేశారు. ఈరోజు జరిగిన గూగుల్ మీట్ నందు ఈనెల 4తేది నుండి జరగాల్సిన పరీక్షలు %ంఎవతీ% డైరెక్టర్ 11నుండి 14 వరకు నిర్వహించాలని తెలిపారన్నారు. కాగా ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం ఉన్నందున పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు లాంటి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడం ఉన్నందున విద్యార్థులకు వీలుపడదని అన్నారు. పరీక్షల నిర్వహణ కష్టతరమని కావున స్వాతంత్ర దినోత్సవం తరువాత పరీక్షలు తేదీలు నిర్ణయించాలని %ంఎవతీ% డైరెక్టర్ ని కోరారు.

## ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి..



చిత్తూరు : నగరపాలక పరిధిలో ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక కార్యాలయంలో ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఏఈ లోకేష్, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నగరపాలక పరిధిలోని ఎన్టీఆర్ కాలనీల్లో, లేఔట్లలో పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలన్నారు. వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు, గుత్తేదారులతో మాట్లాడి నిర్మాణ పనులు వేగంగా జరగేలా చూడాలన్నారు. అమినిటీ కార్యదర్శులు లేఅవుట్లను సందర్శించి పనులు వేగవంతం జరిగేలా సమన్వయం చేయాలన్నారు. వారంతపు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆటోమ్యుటేషన్



చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆటో మ్యుటేషన్ విధానంపై శుక్రవారం చిత్తూరు గిరింపేటలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ పీవీఆర్ మూర్తి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్ లు పరిశీలించారు. ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆటో మ్యుటేషన్ ను పూర్తిచేయాలని మున్సిపల్ రెవిన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. నూతన విధానంపై అధికారులు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఆర్ఐలు, సబ్ రిజిస్ట్రార్ లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

Follow @Manamnews

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం.

**ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు**



కలికిరి ఆగస్టు 1 మనం న్యూస్ :కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక విద్యలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా అర్హత పొందిన అనంతరం మిగులు సీట్లకు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. పాలిసెట్ పరీక్ష రాయని వారు సైతం అర్హులని తెలిపారు. ఈ నెల 4 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కళాశాలలో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 5 వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9505504200, 9000498523 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## నరసింహారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కృపా లక్ష్మి

వెదురు కుప్పం. మనం న్యూస్ ఆగస్ట్ 1: వెదురు కుప్పం మండలం నల్ల వెంగనపల్లి పంచాయతీ బాలకృష్ణ పురం గ్రామం మండల యువత అధ్యక్షులు కామసాని గణపతి రెడ్డి తాత కామసాని నరసింహారెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కృపా లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, నాయకులు నాయకులు రామయ్య, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కోలార్ ప్రకాష్, మాజీ మండల యువత అధ్యక్షులు బోడి రెడ్డి నరేష్ రెడ్డి, బొమ్మయ్య పల్లి పంచాయతీ సర్పంచ్ చొక్కా గోవిందయ్య, తిరుమలయ్య పల్లి సర్పంచ్ భారతి రాము, వెంకటేష్, కో ఆప్షన్ నెంబర్ నెంబర్ వెంకటేష్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఎస్టి కాలనీ దగ్ధం

**ఆదుకోవాలని ఎస్టీ కాలనీవాసులు వేడుకోలు**





పూతలపట్టు ఆగస్టు 1 (మనం న్యూస్): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తగిలి ఎస్టీ కాలనీ వాసులు పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమైంది మమ్మల్ని ఆదుకోండి మహాప్రభు అంటూ ఎస్టీ కాలనీవాసులు వేడుకుంటున్నారు దీనికి సంబంధించిన వివరాల మేరకు పూతలపట్టు మండలంకూటం వారి పల్లి ఎస్టి కాలనీలో శుక్రవారం పూరిల్లు దగ్ధమైన సంఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకెళ్తే మిట్ట మధ్యాహ్నం విద్యుత్ వైర్లు ద్వారా వచ్చిన కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. ఇది తెలుసుకున్న చుట్టుపక్కల వారు ఆర్ప లేని పరిస్థితి, కుటుంబ యజమాని ఏమి చేయలేని పరిస్థితుల్లో నిమ్మకుండిపోయారు. బట్టలు, ఆధార్ కార్డులు, వంట సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. సదరు విషయాన్ని సంబంధిత శాఖ సిబ్బంది దృష్టికి కి తీసుకుపోగా పై అధికారులకు తెలియజేశారు. రెక్కాడితే కానీ డొక్కాని ఈ రోజుల్లో వారి పరిస్థితి రోజుకి ఆరోజు కష్టపడి జీవనం సాగించే కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఆపై అధికారులు వచ్చి పరిశీలన చేయనున్నారు. గ్రామ ప్రజలు, దారిలో వెళ్లేవారు వారి జీవన విధానానికి సహాయ సహకారాల్ని అందించాలని కోరుతున్నారు.

## స్వామిత ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి: క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్




చిన్నగొట్టిగల్లు ఆగస్టు 1మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న స్వామిత ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం ఎంపీడీఓ గిడ్డయ్య ఆధ్వర్యంలో స్వామిత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ సరైన పత్రాలు లేకున్నా గాని ఇంటికి పట్టాలు మంజూరు చేసే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ అవకాశంను ప్రతి కుటుంబం ఉపయోగించుకోవాలన్నారు.అనంతరం వృద్ధాప్య పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోహర్ డిప్యూటీ ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి,సెక్రటరీ వెంకటేశులు,మోహన్ రెడ్డి, విజయ్ శేఖర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, విద్యా సాగర్ రెడ్డి చిట్టి చెంగయ్య,ఎర్రయ్య నాయుడు, చోటా మస్తాన్ హైదర్ వల్లి,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం ఎస్.ఐ. వెంకట సుబ్బయ్య, మరియు పోలీస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగను సన్మానించిన చిన్న సుబ్బయ్య యాదవ్



కడప ఆగస్టు 1:కందుకూరు ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ దగ్గర ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ను కలవడం జరిగినది. ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. అలాగే వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్యం చిన్న సుబ్బయ్య యాదవ్ నాకుమార్తె పెళ్లికి పెళ్లి పత్రిక ఇవ్వడం జరిగినదిచూసిన వెంటనే 12 వ తారీకు రాత్రి వస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి కోటి బుజ్జిబాబు ఎంఆర్పిఎస్ నాయకులు ఎం ఎస్ పి నాయకులు తదురులు పాల్గొన్నారు.

## తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది

**ప్రతి తల్లులు 5 సంవత్సరాల వరకు తల్లిపాలు అందించాలి**




చంద్రగిరి ఆగస్టు 1 మనం న్యూస్ : తల్లి పాలే బిడ్డకు అమృత ఆహారంగా ఉపయోగపడి శిశు వుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంచుతాయని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓడి డాక్టర్ సునీత,చంద్రగిరి గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఐ.యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు మరియు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ ఓ డి సునీత, మరియు హెల్త్ ఆఫీసర్ యుగంధర్ మాట్లాడుతూ ఆగష్టు 1నుండి 7 వతేదీ వరకు జరిగే "ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు" అనే కార్యక్రమంలో భాగంగా తల్లి పాలు ప్రాముఖ్యత గురించి మరియు గర్భవతికి తల్లి పాలు బిడ్డకు పట్టడం ఎంత ముఖ్యమనే వారికి వివరించడం జరిగింది.గర్భిణిగా ఉన్నప్పటినుంచే పోషకాహారం తీసుకోవాలని ఆకు కూరలు,కాయ గూరలు,పండ్లు,గుడ్లు, చేపలు,మాంసం తగిన మోతాదులో తీసుకోవాలని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోపు నుంచి ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలు తప్ప మరే ఆహార పదార్థాలు ఇవ్వకూడదని,తల్లిపాలు తేలికగా జీర్ణమవుతాయని,శ్వాసకోశ, అలర్జీ,ఆస్తమా,చర్మవ్యాధుల నుంచి పిల్లలను రక్షిస్తాయని,బిడ్డ మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషకాలు అందిస్తాయని తెలిపారు.రోజులో బిడ్డకు 8 నుంచి 10 సార్లు లేదా ప్రతి రెండు నుంచి 3 గంటలకు ఒకసారి తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తరువాత బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని,రెండేళ్ల వరకు క్రమం తప్పకుండ పాలు పట్టాలని దీంతో ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుందని తెలిపారు.ఇంత విశిష్టత కలిగిన తల్లిపాలను బిడ్డ ఎ%శీ%త వయస్సు వరకు ఇవ్వాలి,రోజుకు ఎన్నిసార్లు పట్టాలి, ఎలా పట్టాలి,ముర్రు పాలు ఎప్పుడు పట్టాలనే అంశాలపై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు.తల్లి పాలు బిడ్డకు ఇవ్వడం వలన బ్రెస్ట్ క్యాన్సర్ రాదని,బిడ్డకు బిడ్డకు ఎడమ కూడా ఉండేలా చేస్తుందని తల్లి బిడ్డల మధ్య అన్యోన్యత,ప్రేమానురాగాలు బలపడి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరుస్తాయని వివరించారు.తల్లి పాలు లేని వారు తమ బిడ్డలకు తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో గల మిల్క్ బ్యాంకు నందు సహజ సిద్ధమైన తల్లి పాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పాలను అధికంగా తమ స్తన్యంలో ఉత్పత్తి అయిన బాలింతల వద్ద సేకరించి భద్రపరుస్తారని,పాలు సరిగా పడని బాలింతల పిల్లలకు ఇక్కడ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అలాంటి తల్లులు ఉచితంగా మిల్క్ బ్యాంకు నందు పొందవచ్చునని తెలియజేశారు.ఈ మిల్క్ బ్యాంకు 24ఐ7 పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య శిక్షణ కేంద్రం నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దయాకర్,డాక్టర్లు కృష్ణకుమారి,హేమ చంద్ర,శశికళ,శ్రీధర్, మధుసూదన్ రావు, సౌమ్యప్రియ,రేవతి,పీజీ డాక్టర్లు మోహన్,రాహుల్,సందీప్,మేఘ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం. టాటా బాయి,సూపర్వైజర్ ప్రమీల నారాయణరాజు తులసిరాం ఏఎన్ఎం సుబ్బలక్ష్మి,గిరిజ,శశిరేఖ,వాసంతి,నర్సింగ్ ట్యూటర్ ఐసిడిసిస్ సూపర్వైజర్ ధన,మెడిసిన్ విద్యార్థులు,మరియు ఒకేషనల్ స్టూడెంట్స్,అంగన్వాడి సిబ్బంది,గర్భవతులు,బాలింతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వితంతు పింఛన్లతో కుటుంబానికి భరోసా

**టిడిపి సీనియర్ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి**



చంద్రగిరి ఆగస్టు 1 మనం న్యూస్:వితంతు పింఛన్లతో బాధిత కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి తెలిపారు. తొండవాడలో శుక్రవారం ఆయన పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు ఉమాపతీ రెడ్డితో కలసి నూతన పింఛన్లు పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా 106 నూతన పింఛన్లు (భర్త మరణించిన) వితంతువులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపు మేరకు పార్టీ నాయకులు ప్రతినెలా 1వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో వితంతువులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి వి.రాఘవేంద్ర, జగన్మోహన్ నాయుడు, అయ్యప్ప,డి.మురళి, జయబాబు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు సంజీవని.

**డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, సి.డి.పి.వో భారతి**



కలికిరి ఆగస్టు 1 మనం న్యూస్:తల్లిపాలు బిడ్డకు సంజీవని అని ప్రతీ తల్లీ శిశువు కు ప్రసవం ఐన అరగంట లోపే ముర్రుపాలు పట్టించాలని సీడీపీవో భారతి, డాక్టర్ లక్ష్మీప్రసన్న లు పేర్కొన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా తల్లి పాల వారోత్సవాలను వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు కలసి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు కలికిరి మండలం మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల ను శుక్రవారం నిర్వహించారు. తల్లి పాల ప్రాముఖ్యత పై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలకు ప్రత్యామ్నాయం వేరేలేదని, తల్లి పాలు స్వచ్ఛమైనవి, కల్తీ లేనివని తెలిపారు. శిశువుకు దేవుడి తో పాటు తల్లి అందించే వరమని పేర్కొన్నారు. తల్లి పాలు బలవర్ధకమైన ఆహారమని తెలిపారు. శిశువుకు తల్లి పాలు మొదటి ఆరు నెలలు తప్పక ఇవ్వాలని అన్నారు. పుట్టిన అరగంట లోపే తల్లిపాలు శిశువుకు ఇవ్వడం ప్రారంభించాలని అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తల్లిపాలవలన శిశువుకు వ్యాధినిరోధక శక్తి పెరిగి అంటువ్యాధులకు గురికాకుండా ఆరోగ్యాంగా ఉంటారని అదే సమయం లో తల్లికి, బిడ్డకు మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. తల్లి గర్భాశయం యాదాస్థానానికి రావడానికి సాధ్యమవుతుందని తెలిపారు. తల్లి లో రక్తస్రావం నిలిచిపోవడానికి సహాయపడుతుందని అన్నారు. వెంటనే తల్లి మళ్ళీ గర్భం ధరించకుండా శిశువు కు తల్లిపాలు ఇవ్వడం వల్ల సాధ్యం అవుతుందని అన్నారు. తల్లి పాలు శిశువుకు సులభంగా జీర్ణం అవుతుందని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లి కి గర్భశయ క్యాన్సర్ రాదని, రక్తపోటు, షుగర్ నియంత్రణ లో ఉంటాయని అన్నారు. ఈ తల్లిపాల వారోత్సవాలలో ప్రతీ అంగన్వాడీ కేంద్రం లో, ఆరోగ్య కేంద్రాలలో తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల వల్ల కలుగు లాభల గురించి అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత పై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, గిరిజమ్మ, ఐ.సి.డి.ఎస్. సూపెర్వైజర్ అరుంధతి, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలగంగాధర్ తిలక్ వర్ధంతి సందర్భంగా నివాళులు



శ్రీకాళహస్తి, ఆగస్టు1, మనం న్యూస్: భారత స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 105 వర్ధంతి సందర్భంగా బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప నివాళు లర్పించారు,తిరుపతి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తో కలిసి నివాళు లర్పించారు,నాయకత్వం,త్యాగం, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అయిన తిలక్ సిద్ధాంతాలు ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దల త్యాగాలకు ప్రతీకగా రక్త తర్పణం, పీర్ల ఊరేగింపు

**జీడీ నెల్లూరులో మొహరం పీర్ల ఊరేగింపుకు వేలాదిగా హాజరైన ముస్లిం సోదరులు**





గంగాధర నెల్లూరు: మండలంలోని జీడీ నెల్లూరు గ్రామంలో శుక్రవారం ముస్లిం మత పెద్దల త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు రక్త తర్పణం పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా చేశారు . అంజుమనే ఈ హైదర్రీ కమిటీ ఆధ్వర్యంలో జీడీ నెల్లూరు అబ్బాస్ నగర్ కాలనీ గ్రామంలో మొహరం సందర్భంగా ముస్లిం మత పెద్దల కుటుంబీకుల త్యాగాలకు ప్రత్యేకగా పీర్లను ప్రత్యేకంగా అలంకరించి, భక్తి గీతాలతో యువకులు రక్త తరఫున చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాదిగా ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రాష్ట్ర వైసిపి సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రెటరీ గా కిషోర్ కుమార్ రెడ్డి



బంగారుపాళ్యం ఆగష్టు 1 మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కు చెందిన కిషోర్ కుమార్ రెడ్డి ని రాష్ట్ర వైసిపి సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీ గా అధిష్టానం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లలిత కుమార్ కి.మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,ఎంబి కుమార్ రాజా, వైస్ ఎంపీపీ.శిరీష్ రెడ్డి జిల్లా వైఎస్ఆర్ పార్టీ మాజీ సర్పంచ్ మహాసముద్రం శరత్ కుమార్ రెడ్డికి. తిమ్మోజి పల్లి మాజీ సర్పంచి వైయస్సార్ పార్టీ యువ నాయకుడు ప్రకాష్ రెడ్డికి. మాజీ సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయుడికి. మండల వైఎస్ఆర్ పార్టీ యూత్ అధ్యక్షులు గజేంద్రకు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజుకు. బంగారుపాలెం వైస్ సర్పంచి ఉపాధ్యక్షులుకామరాజుకు మాజీ సర్పంచి ఎంపీ కృష్ణమూర్తికి. మంజు జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు..**



ఎస్ఆర్ పురం ఆగస్టు 01 మనం న్యూస్.. మండలంలోని మంగుంట పంచాయతీ నందు శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు మంగుంట గ్రామంలో కొత్తగా వితంతు పెన్షన్ ఏడు మందికి అందించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు,గంధమనేని జయశంకర్ నాయుడు, ఆయన మాట్లాడుతూ..గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ.4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసిందన్నారు.త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు చంద్రబాబు రెడ్డి,జనసేన మండల ఉపాధ్యక్షుడు కంజేరి చందు, మంగుంట పంచాయతీ బూత్ ఇంచార్జ్ జనార్ధన్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, సమన్వయకర్త నర్సింహారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకుడు మురళి, గ్రామ ప్రజలు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు..

## వితంతు మహిళను గర్భవతి చేసి యువకుడు పరారీ



ఎస్ ఆర్ పురం ఆగష్టు 01 మనం న్యూస్..ఎస్ఆర్ పురం మండలం మెదవాడకు చెందిన వితంతు ఎస్టీ మహిళను, జీడి నెల్లూరు మండలం సర్వేరెడ్డిపల్లికి చెందిన బాలకృష్ణ అనే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువకుడు 8 నెలల గర్భవతి చేసి పరారీ అయ్యాడు. ఈ ఘటనపై ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్త మరణించిన తర్వాత జీడి నెల్లూరు మండలం కే. నాసంపల్లి తమ అమ్మగారి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ ఆ యువకుడితో ఏర్పడిన పరిచయంతో తాను మోసపోయానని విలపించారు. దీంతోపాటు రూ 85 వేలు తీసుకొని మోసం చేశాడని ఆరోపించారు.పెళ్లి చేసుకుంటానని బాధితురాలు తల్లి వద్ద కాళ్లు పట్టుకొని నమ్మబలికి డబ్బులు సైతం తీసుకొని ఇలా మోసం చేసి పరారీ అయ్యాడని కన్నీటి పర్యంతమయ్యారు. సర్వే రెడ్డి పల్లి లో విచారిస్తే.. బెంగళూరులో ఉన్నట్లు సమాచారం తెలిసిందని, కానీ పూర్తి వివరాలు ఎవరు ఇవ్వడంలేదని అన్నారు. నాపై దయవుంచి పోలీసులతో పాటు మీడియా వారు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇదివరకే జీడి నెల్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, పోలీసులు సైతం తమకు సహకరించినా యువకుడి వివరాలు తెలియలేదని.తాను ఓ యువకుడు చేత మోసపోయి గర్భవతి అయిన కారణంగా కన్న తల్లిదండ్రులు సైతం వెలివేసారని గగ్గోలు పెట్టి విలపించారు. ఈ ఘటనపై ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.